ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:10.07.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత రష్యా దేశాల మధ్య 2030 నాటికి పది వేల కోట్ల డాలర్ల వాణిజ్యం జరపాలని మాస్కోలో 22 వ శిఖరాగ్ర సదస్సులో నిర్ణయించారు.

2. నూతన విద్యా విధానం మాతృభాషలో విద్యా బోధన పై ప్రత్యేకంగా దృష్టి సారించింది కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు.

3. దేశంలో అనేక చోట్ల రానున్న నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

4. భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గా గౌతమ్ గంభీర్ నియమితులయ్యారు.

**FUR REV PM:** భారత రష్యా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి పదివేల కోట్ల డాలర్లకు పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించాయి . నిన్న మాస్కోలో 22వ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా అనేక ఒప్పందాలపై రెండు దేశాలు సంతకాలు చేశాయి. పర్యావరణం వాతావరణంలో మార్పులు, మ్యాపుల తయారీ , ధ్రువ పరిశోధన పెట్టుబడి వాణిజ్యం , ఔషధ రంగాల్లో ఈ ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ప్రసార భారతి సంస్థకు టీవీ నవోస్తి మధ్య ప్రసార రంగంలో సహకారానికి సంబంధించి కూడా రెండు దేశాలు ఒక అవగాహన పత్రంపై సంతకాలు చేశాయి. 22వ శిఖరాగ్ర సదస్సు వివరాలను మాస్కోలో మీడియాకు తెలియజేస్తూ మన విదేశాంగ కార్యదర్శి వినయ్ మోహన్ క్వత్రా ఇద్దరు నాయకులు ప్రధానంగా ఆర్థిక సహకారం పై దృష్టి సారించారని చెప్పారు . రెండు దేశాల మధ్య రాజకీయ రంగంలో సహకారం

ఆర్థిక సహకారాన్ని మరింత విస్తృతపరచడం వివిధ రంగాల్లో పెరుగుదల కోసం కృషి చేయడం వాణిజ్యం పెట్టుబడి సంబంధాలు ఇంధన శాస్త్ర సాంకేతిక సహకారం రక్షణ భద్రత గురించి చర్చించారని ఆయన తెలియజేశారు. పొరపాటున రష్యా సైన్యంలో చేరిన భారత జాతీయులను విడుదల చేయాలని ప్రధానమంత్రి సమావేశంలో ప్రస్తావించగా త్వరలోనే సైనికులను విడుదల చేస్తామని రష్యా అంగీకరించిందని ఆయన చెప్పారు. ప్రతిపాదిత తూర్పు కారిడార్ గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారని చెన్నై vladivostok తూర్పు కారిడార్ ఆర్థిక రంగంలో పెరుగుదలకు ఎరువుల సరఫరాకు ఉపయోగిస్తారని క్వట్ర తెలియజేశారు భారత యూరేసియా ఆర్థిక యూనియన్ వాణిజ్య వస్తు ఒప్పందం లో ప్రగతి సాధించాలని కూడా ఇద్దరు నాయకులు నిర్ణయించారు. భారత రష్యా దేశాల మధ్య సంబంధాలు రానున్న సంవత్సరాల్లో మరింత పటిష్టమవుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో ఈరోజు సమావేశం జరిపిన సందర్భంగా మాట్లాడుతూ మోడీ పదేళ్ల కాలంలో తాము 17 సార్లు సమావేశం అయ్యామని గత పాతిక సంవత్సరాల్లో 22 ద్వైపాక్షిక సమావేశాలు జరిగాయని చెప్పారు. రెండు దేశాల పర్యటనలో భాగంగా రెండో విడతలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న Austria రాజధాని వియన్నా చేరుకున్నారు. అక్కడి భారతీయుల నుంచి ఆయనకు ఘనస్వాగతం లభించింది. 41 ఏళ్ల తర్వాత భారత ప్రధానమంత్రి ఆస్ట్రియాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఆస్ట్రియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్ డెర్ బెల్లెన్‌తో ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్‌తో మోదీ చర్చలు జరుపనున్నారు. ప్రధానమంత్రి మోడీ, ఆస్ట్రియా ఛాన్సలర్ భారత్ - ఆస్ట్రియా వ్యాపార ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వియన్నాలోని భారతీయ సంతతికి చెందినవారిని కూడా మోదీ కలుసుకుంటారు. నిన్న రాత్రి , ఆస్ట్రియా ఛాన్సలర్ తన గౌరవార్థం ఇచ్చిన విందులో మోదీ పాల్గొన్నారు. తనకు సాదర స్వాగతం పలికిన ఛాన్సలర్ నెహమ్మర్‌కు సోషల్ మీడియా పోస్ట్ లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఇరు దేశాల మధ్య చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నానని మోదీ చెప్పారు. ప్రపంచ ప్రయోజనాల కోసం రెండు దేశాలు కలిసి పని చేస్తూనే ఉంటాయని నరేంద్రమోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆస్ట్రియా పర్యటనకు ముందు ,

మోడీ ఆదివారం మాట్లాడుతూ , ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ న్యాయ పాలన అనే భాగస్వామ్య విలువలు రెండు దేశాలు ఎప్పటికీ సన్నిహిత భాగస్వామ్యాన్ని కొనసాగించడానికి పునాదిగా ఉన్నాయని అన్నారు.

**NSD**

**PRADHAN – EDUCATION:** సహకార విద్యా వ్యవస్థ నిర్మాణానికి రాష్ట్రాలు-కేంద్రపాలిత ప్రాంతాలు కలిసి పనిచేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పిలుపునిచ్చారు. ఈరోజు ఢిల్లీలో విద్య , అక్షరాస్యత శాఖ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వచ్చే ఐదేళ్లకు గానూ పాఠశాల విద్య , సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యమైన వికసిత్ భారత్ సాధించడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు కలిసి పనిచేయాలని చెప్పారు నూతన విద్యా విధానం అమలు అనేది భారత్ ను విజ్ఞాన రంగంలో సూపర్ పవర్ గా నిలబడుతుందని నాణ్యమైన విద్య అందరికీ సమానంగా సమూలంగా అందేలాగా దోహదం చేస్తుందని ఆయన చెప్పారు భారతీయ భాషల్లో విద్య గురించి మాట్లాడుతూ 2020 నూతన విద్యా విధానం మాతృ భాషలో విద్యాభ్యాసం ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా పేర్కొందని వివరించారు.

NSD

**PM SVANIDHI**

ప్రధానమంత్రి స్వనిధి , ప్రధానమంత్రి విశ్వకర్మ , జన సమర్థ పోర్టల్ వంటి ఆర్థిక సమ్మిళిత పథకాల ద్వారా మరిన్ని రుణాలు ఇవ్వాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రైవేట్ రంగ బ్యాంకులను కోరింది. నైపుణ్యం గల వృత్తి కళాకారులు వీధి వ్యాపారుల వంటి పేదలకు మరిన్ని ఉద్యోగాలు ఉపాధి కల్పించేందుకు ఈ పథకాలను రూపొందించారని ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి వివేక్ జోషి చెప్పారు . ఉద్యోగ కల్పన ప్రధానంగా లక్ష్యంగా కల ఈ పథకాల్లో ప్రగతిని నిన్న ప్రైవేట్ రంగ బ్యాంకుల అగ్ర అధికారులతో వివేక్ జోషి సమీక్షించారు. ప్రభుత్వ రుణ పథకాలకు

సంబంధించి ఒకే వేదికపై సమాచారాన్ని పొందుపరిచిన జన సమర్థ పోర్టల్ గురించి ఆయన ఈ సమావేశంలో వివరించారు.

NSD

**MINISTRY OF COAL**

పర్యావరణ పరిరక్షణ వనరుల వినియోగం దిశలో గణనీయమైన చర్య తీసుకుంటూ థర్మల్ విద్యుత్ కర్మగారాల నుంచి ఉత్పన్నమయ్యే ఫ్లై యాష్ ను సక్రమంగా డిస్పోజల్ తిరిగి వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామని బొగ్గు మంత్రిత్వ శాఖ తెలియజేసింది. 13 థర్మల్ పవర్ కర్మగారాలకు సంబంధించిన ఫ్లై యాష్ నింపేందుకు 19 మైన్ వాయిడ్ ఆ అనే ఖాళీ ప్రదేశాలు గుర్తించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. కేంద్ర గనుల ప్రణాళిక రూపకల్పన సంస్థతో కలిసి బొగ్గు మంత్రిత్వ శాఖ థర్మల్ విద్యుత్ కర్మగారాలకి ఫ్లై యాష్ నింపేందుకు మైన్ వాయిడ్ ల కేటాయింపు కోసం దరఖాస్తు ప్రక్రియను ఒక కేంద్ర పోర్టల్ ను సిద్ధం చేసింది.

NSD

## PUNJAB-BYPOLLS

ఏడు రాష్ట్రాల్లో 13 శాసనసభ నియోజకవర్గాలకు ఈరోజు ఉప ఎన్నికలు జరుగుతాయి . పశ్చిమ బెంగాల్ లోని రాయిగంజ్ , రానా ఘాట్ , దక్షిణ బాగడ , మాణిక్ తల స్థానాలకు హిమాచల్ ప్రదేశ్ లోని డేరా , హమీర్పూర్ , నాలాగడ స్థానాలకు ఉత్తరఖండ్లోని బద్రీనాథ్ , మంగళూరు స్థానాలకు - బీహార్ లోని RUPA ULI స్థానానికి - మధ్యప్రదేశ్లో అమర్ వాడాకు - తమిళనాడులో విక్రమ్ వంది స్థానానికి - పంజాబ్లో జలంధర్ వెస్ట్ స్థానానికి ఈరోజు ఉప ఎన్నికలు జరుగుతాయి. ఓట్ల లెక్కింపు శనివారం నాడు జరుపుతారు.

NSD

## FLOOD REVIEW:

దేశంలో రానున్న నాలుగు రోజుల్లో మధ్య ఈశాన్య తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వరదలతో అతలాకుతలమైన అస్సాంలో సహాయక, పునరావాస చర్యల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ త్వరలోనే ఒక ప్యాకేజీని ప్రకటిస్తారని కేంద్ర విద్యుత్ , గృహ నిర్మాణ , పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ తెలిపారు.

NSD

**BCCI-GAMBHIR**

భారత పురుషుల క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గా గౌతమ్ గంభీర్ ను నియమించారు. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు ఈ విషయం తెలియచేసింది సోషల్ మీడియా పోస్ట్ ద్వారా బీసీసీ కార్యదర్శి జయ్ షా ఈ విషయం తెలియచేశారు. రాహుల్ ద్రావిడ్ స్థానంలో కొత్తగా గంభీర్ హెడ్ కోచ్ నియమితులయ్యారు.

NSD

**WOMEN'S CRICKET**

భారత్, సౌతాఫ్రికా మహిళ క్రికెట్ జట్ల మధ్య చివరి t20 మ్యాచ్లో భారత సౌతాఫ్రికాను 10 వికెట్ల తేడాతో ఓడించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఈ మ్యాచ్ జరిగింది . t20 సిరీస్ లో ఇది మూడవది చివరి మ్యాచ్.

NSD

**SHUKLA MP-I 10.07.2024**

**PM - AUSTRIA VISIT**

On the second leg of his two nation visit, Prime Minister Narendra Modi arrived in Vienna yesterday on a two-day visit to Austria. He was given a warm welcome from members of Indian community upon his arrival. Prime Minister Modi arrived in Austria from Moscow after a two-day visit to Russia, where he held 22nd India-Russia annual summit with President Putin. It is the first visit by an Indian prime minister to Austria in

41 years. Mr Modi will call on Austrian President Alexander Van der Bellen, and hold talks with Chancellor of Austria Karl Nehammer today. Prime Minister Modi and Austrian Chancellor will also address business leaders from India and Austria. Mr Modi will also interact with members of the Indian community in Vienna. Last night, Mr Modi attended a dinner hosted by Austrian Chancellor. In a social media post, Prime Minister Modi thanked Chancellor Nehammer for the warm welcome. Mr Modi said, he is looking forward to their discussions today. PM Modi said, two nations will continue working together to further global good. Ahead of his visit to Austria, Mr Modi on Sunday said that the shared values of democracy, freedom and the rule of law form the bedrock upon which the two countries will build an ever-closer partnership.

**Various Sources/CB/Anupam/0438**

**<><><>**

The Finance Ministry has urged private sector banks to extend more loans under Financial Inclusion Schemes such as PM SVANidhi, PM Vishwakarma and Jan Samarth Portal aimed at providing more jobs for the poor such as skilled artisans and street vendors. Secretary, Department of Financial Services, Vivek Joshi chaired a review meeting with top executives of private sector banks yesterday on the progress of these job-oriented schemes for the poor. Mr. Joshi highlighted the features of the Jan Samarth portal that presents information on credit-linked schemes of the government on a single platform.

**<><><>**

Ministry of Coal said that it is actively working to ensure the proper disposal and repurposing of fly ash generated by thermal power plants in a significant move towards environmental protection and resource utilisation. The Ministry highlighted in its release that as many as 19 mine voids have been allocated to 13 thermal power plants for fly ash disposal. The Ministry of Coal, in collaboration with the Central Mine Planning and Design Institute is in the process of creating a centralised portal to manage the application process for the allocation of mine voids to Thermal Power Plants for fly ash backfilling activities. This portal aims to streamline operations and ensure transparency and efficiency.

**<><><>**

Bypolls for 13 assembly seats spread over seven states will be held today. Voting will take place for Raiganj, Ranaghat Dakshin, Bagda and Maniktala in West Bengal; Dehra, Hamirpur and Nalagarh in Himachal Pradesh and Badrinath and Manglaur in Uttarakhand. Rupauli in Bihar, Amarwara in Madhya Pradesh, Vikravandi in Tamil Nadu and Jalandhar West in Punjab will also go for by-polls. Counting will be held on Saturday.

**<><><>**

**SANJIO EP-II 09.07.2024**

**BCCI-GAMBHIR**

The Board of Control for Cricket in India (BCCI) has appointed former batter and World Cup winner Gautam Gambhir as the new head coach of the senior men's team. BCCI secretary Jay Shah made this announcement through a social media post today. Mr Gambhir replaced Rahul Dravid as head coach.

<><>**NET/GK/2037 HRS**

In women's cricket, India defeated South Africa by 10 wickets to register its biggest win in T20Is against Proteas during the third and final T20 match of the series at MA Chidambaram Stadium in Chennai.